శుక్రవారం । తెలంగాణ
29 మే 2026

నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

ప్రమాద బాధితుడిని పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి

పెబ్బేరు, మే 28 (నినాదం):

పెబ్బేరు మండలం గుమ్మడం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వెంకట్రాం రెడ్డి ఇటీవల ప్రమాదవశాత్తు కిందపడటంతో కాలుకు తీవ్ర గాయమై శస్త్రచికిత్స చేయించుకున్నారు. ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను గురువారం వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శివసేనరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న నాయకులు, వైద్యుల సూచనల ను పాటిస్తూ పూర్తి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. అలాగే త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు జూరాల మీదుగా గద్వాలకు రాకపోకలు నిలిపివేత

ఆత్మకూరు ఎస్సై వి. జయన్న

అమరచింత, మే 28, (నినాదం):

లోయర్ జూరాల విద్యుత్ ప్లాంట్ నుండి నేడు ఉదయం నీటి విడుదల నేపథ్యంలో ఆత్మకూరు జూరాల మీదుగా గద్వాలకు రాకపోకలు నీటి వేస్తున్నట్లు ఆత్మకూరు ఎస్సై వి.జయన్న తెలిపారు. ఆత్మకూరు జూరాల కొత్తపల్లి మీదుగా గద్వాలకు వెళ్లే ప్రయాణికులు, అలాగే గద్వాల్ మండలం కొత్తపల్లి జూరాల మీదుగా ఆత్మకూరుకు వచ్చే ప్రయాణికులు ఇతర మార్గాల ద్వారా వెళ్లాలని సూచించారు. ప్రయాణికులు వాహనదారులు సహకరించాలని ఎస్సై కోరారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

కాటారం, మే 28 (నినాదం):

కాటారం మండలంలోని పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం పెద్దలు, యువకులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని దేశం, రాష్ట్రం ప్రజలు సుఖశాంతులతో ఉండాలని ప్రార్థనలు చేశారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శు భాకాంక్షలు తెలియజేసు కున్నారు. పలుచోట్ల ముస్లిం కుటుంబాలు స్నేహితులు, బంధు వులతో కలిసి పండుగ సంబరాలను ఆనందంగా జరుపు కు న్నారు. మండల వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు ప్రశాంత వాతావరణంలో నిర్వహించబడినట్లు స్థానికులు తెలిపారు.

అధిక ధరలకు ఎరువులను అమ్మితే కఠిన చర్యలు

మిర్యాలగూడ, మే 28 (నినాదం):

మిర్యాలగూడ పట్టణంలోని ఎరువుల దుకాణాల్లో అధిక ధరలకు విక్రయిస్తున్నారని ఆరోపణలు రావడంతో మిర్యాలగూడ ఇంచార్జి అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. ఋష్యేంద్ర మణి గురువారం నోటీసులు ఇచ్చి తనిఖీ చేశారు. పట్టణం లోని ఎంబి అక్కయ్య ఎరువుల దుకాణం, విశ్వామిత్ర ఆగ్రో కెమికల్స్, వెంకటరమణ ఏజెన్సీస్ దుకాణదారులు, నిర్వాహ కులు మినిమం రిటైల్ ప్రైస్ (ఎంఆర్పి)కంటే అధిక ధరలకు డిఏపి, కాంప్లెక్స్ ఎరువులు అమ్ముతున్నారని వార్తలు రావడం తో జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ ఆదేశాలతో ఆయా దుకాణాల్లో రిజిస్టర్లు, బిల్లు బుక్కులు పరిశీలించారు. చట్ట ప్రకారం ఎరువులు విక్రాయించాలని, వ్యతిరేకంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

బాధిత కుటుంబాలను పరామర్శ...

కరీంనగర్ మార్కెట్ చైర్మన్ ఆకుల నర్సయ్య పటేల్

సుల్తానాబాద్, మే 28(నినాదం):

సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలో ఇటీవల మృ తి చెందిన మృతుల కుటుంబ సభ్యులను కరీం నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకుల నర్సయ్య పటేల్ పరామర్శించారు. సుల్తానాబాద్ పట్టణంలోని మాజీ వార్డ్ సభ్యురాలుగిరుగుల స్వ రూప, తొడేటి లక్ష్మీ ఇటీవల మృతిచెందగా గురు వారం కరీంనగర్ ఏఎంసీ చైర్మన్ ఆకుల నర్సయ్య పటేల్ మృతుల కుటుంబ సభ్యులను వేరువేరుగా పరామర్శించారు. మృతికి గల కారణాలనుకుటుం బ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మృతుల చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించా రు. వారి అకాల మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.వారితో కౌన్సిలర్ తొర్రికొండ ప్రభా కర్, వేగోళం అబ్బయ్య గౌడ్ , కుమార్ కిషోర్, ఆ కుల రాములు, దొడ్ల దేవేందర్ పటేల్ లతోపాటు తదితరులున్నారు.

శ్రమజీవులకు చిరునామా.. పాలమూరు

- మహానుభావులు పుట్టిన గడ్డ వనపర్తి
- తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ విశ్లేషకులు వి.ప్రకాష్

వనపర్తి ప్రతినిధి, మే 28 (నినాదం)

శ్రమజీవులకు చిరునామా పాలమూరు అని, ప్రపంచంలో అనేక నిర్మాణాల్లో పాలమూరు వాసులు ఉన్నారని తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ విశ్లేషకులు వి.ప్రకాష్ అన్నారు. తెలంగాణ వైతాళికులు, కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత సురవరం ప్రతాపరెడ్డి 130వ జయంతి ఉత్సవాలను వనపర్తి జిల్లా కేంద్రంలో గురువారం జరుపుకున్నారు. ముందుగా సురవరం ప్రతాపరెడ్డి పార్కులో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, తెలంగాణ ఉద్యమకారులు, ప్రముఖ విశ్లేషకులు వి.ప్రకాష్ పాల్గొన్నారు. అనంతరం దాచ సులోచనమ్మ ఫంక్షన్ హాల్ లో సురవరం ప్రతాపరెడ్డి జయంతి ఉత్సవాలను నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సభను ప్రారంభించారు. స్వాగతం ఉపన్యాసకులు డాక్టర్ కే.వీరయ్య, సభా పరిచయం పలుస శంకర్ గౌడ్ చేయగా వ్యాఖ్యాతగా భైరోజు చంద్రశేఖర్ వ్యవహరించారు. బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్ కుమార్ ప్రాథమిక హక్కులు, మనోహర్ బాబు సురవరం ప్రతాపరెడ్డి జీవిత విశేషాలు, తంగెళ్ల శ్రీదేవి రెడ్డి మహిళా సాధికారిక అంశాలపై మాట్లాడారు. మన కల నిజం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమ కారులు వి.ప్రకాష్ మాట్లాడుతూ సరళ సాగర్ ప్రాజెక్ట్ తో సైఫన్ సిస్టమ్ ను వనపర్తికి తీసుకొచ్చారని, తెలంగాణ భారత దేశంలో కలవక ముందే వనపర్తిని దేశంలో కలిపారని, ఎందరో మహానుభావులు పుట్టిన గడ్డ వనపర్తి అని చెప్పారు. పాలమూరులో తెలంగాణ వచ్చాక చాలా మార్పులు వచ్చాయని, ప్రజల జీవన విధానంలో మార్పులు వచ్చాయని, భారత దేశంలోనే ఉమ్మడి మహబూబ్ నగర్ లో 67% శాతం సారవంతమైన భూమి ఉందని, కృష్ణ, బీమా, తుంగభద్ర మూడు జీవ నదులు ఉన్నాయని, అయినా ఎందుకు 14 లక్షల మంది వలస వెళ్లారని ఆయన ప్రశ్నించారు. గట్టు మండలంలో అత్యంత ఘోరమైన పరిస్థితులు ఉండేవని, కృష్ణ నది నీళ్లకు నోచుకోక గట్టు ఎడారి ప్రాంతంగా మారిందన్నారు. పునరుజ్జీవం పొందిన పల్లెలు పాలమూరు జిల్లాలో కనిపిస్తున్నాయని, వలస వెళ్లిన పక్షులు తిరిగి ఆవాసాలు ఏర్పరచుకున్నాయని చెప్పారు. అస్తిత్వం అంటే మన మూలాలు, మన చరిత్ర, మన వనరులు, అనేక ప్రాజెక్టులు, మన ఆచారం, మన సంప్రదాయాలు, మన చారిత్రక కట్టడాలని చెప్పారు. బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ నిరంజన్ రెడ్డి గొప్ప వేదిక మనకు ఇచ్చారని, మేము చదువుకునే రోజుల్లో ఒక్క ఉపాధ్యాయుడు కూడా మాకు సురవరం గురించి చెప్పలేదని, మా నడిగడ్డ వాసి అయినప్పటికీ తెలియలేదని ఆయన వివరించారు. మాకు ఎప్పుడూ ఈ విషయాలు చెప్పలేదని, దాస్యం ప్రణయ్ భాస్కర్ తెలంగాణ అనే పదం మాట్లాడితేనే అవహేళనలు చేశారని అన్నారు. సురవరం ప్రతాప రెడ్డి గురించి పాలమూరు జిల్లా ప్రజలకు తెలియక పోవడానికి కారణం ఎవరని ఆయన ప్రశ్నించారు. గోల్కొండ పత్రిక తెలంగాణ ప్రజలకు ఎందుకు అందుబాటులోకి రాలేదని, నమస్తే తెలంగాణ వచ్చే వరకు తెలంగాణకు అంటూ పత్రిక లేదని అన్నారు. ప్రాథమిక హక్కులు, మానవ హక్కుల గురించి మాట్లాడితే అవమానించారని, ఆనాడే నీ దేహం మీద నీకుండే హక్కు గురించి మాట్లాడారని చెప్పారు. కేంద్రమంత్రి కుమారుడి చేతిలో అఘాయిత్యానికి గురై పోలీసు స్టేషన్ కి పోతే ఫిర్యాదు తీసుకోలేదని, బాధితుల మీదనే రిటర్న్ కేసు పెట్టారని, ఈ సమాజం ఎక్కడుందని పేర్కొన్నారు. సోషల్ మీడియా, బీఆర్ఎస్ ఆత్మ స్థైర్యం ఇవ్వకపోతే ఆ నిందితుడు దర్జాగా బయట తిరిగే వాడని అన్నారు. ఆర్టీసీ డ్రైవర్ వడ్డు, మొక్కజొన్న కొనుగోలు చేయమని అడిగితే ఉద్యోగం తీసేసారని, ఎక్కడుంది వాక్ స్వాతంత్ర్యమని, హక్కుల గురించి ప్రతి రోజు పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. అమ్మాయిల కోసం డెబ్బై మహిళ డిగ్రీ కళాశాలలు కేసీఆర్ ఏర్పాటు చేశారని ఆయన గుర్తు చేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ సురవరం చరిత్రను ఇప్పటి సమాజానికి తెలియజేయడానికి ముప్పై ఏండ్ల నుండి కృషి చేస్తున్నామని, తెలుగు యూనివర్సిటీకి సురవరం ప్రతాప రెడ్డి పేరు పెట్టాలని ఆలోచించినమని, ఆ ఫైల్ పెండింగ్ లో ఉన్నపుడే ప్రభుత్వం మారిందని, ఈ ప్రభుత్వం వచ్చాక పేరు పెట్టడం సంతోషకరమన్నారు. సంపన్న కుటుంబం నుండి వచ్చిన ఆ జీవనాన్ని అలవరచుకోలేదని, ఈ సమాజం పట్ల ఆయనకు సంఘర్షణ ఉండేదని అన్నారు. వచనం, కావ్యం, గేయం, పద్యం రాశారు. పత్రికా సంపాదకీయం చేశారు. సురవరం స్పృశించంటువంటి అంశం లేదని అన్నారు. స్వతంత్రం కోసం పోరాడారు. .వందేళ్ల తరువాత కూడా ఆయన గురించి తెలంగాణ సమాజం మాట్లాడుకుందని, నిన్ను ఒక అర్థకుడు తెలంగాణ అనేది డిక్షనరీ లేదని మాట్లాడాడు. ఆనాడు తెలంగాణలో కవులు లేరంటే సురవరం 355 మంది కవులను సమకూర్చినారని అన్నారు. వారి రచనలతో గోల్కొండ అనే సంచిక విడుదల చేశారని, 1952 లో వనపర్తిలో ఓడిపోతారని ఇక్కడి నుండి ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పోటీ చేసిందని, పత్రికా సంపాదకుడు,రాజకీయ నాయకుడు, విద్వత్తు కలిగిన గొప్ప వ్యక్తి అని చెప్పారు. ఆనాడు క్యాబినెట్ లోకి సురవరం ను తీసుకోలేదని, వనపర్తికి 13 మాసాలు మాత్రమే ఎమ్మెల్యే గా సురవరం ఉన్నారని, ఆంధ్రాను తెలంగాణలో కలుపుకున్నపుడు బూర్గుల రామకృష్ణారావు ముఖ్యమంత్రిగా ఉన్నారని, నీలం సంజీవ రెడ్డిని ముఖ్యమంత్రిని చేశారని చెప్పారు. తెలంగాణలో సురవరం కు క్యాబినెట్ లో చోటు ఇవ్వలేదని, అదే ఆంధ్రా వాళ్ళు మనతో కలిసిన టైమ్ లో వాళ్ళకు ముఖ్యమంత్రి పదవీ ఇచ్చారని, వాళ్ళ మాటలు అలా ఉంటాయని చెప్పారు. సురవరం గారి మూడు పుస్తకాలు చదివితే తెలంగాణ చరిత్ర సగం తెలుస్తుందని, ఎమ్మెల్యే పదవికి ఆయన్ను పరిమితం చేయొద్దని, మాదిగల దండోరా నామకరణం చేసిందే సురవరం ప్రతాపరెడ్డి అని, ఎక్కడా ఆయన రాజీ పడలేదని అన్నారు. గిరిజ మనోహర్ బాబు మాట్లాడుతూ సురవరం తెలుగు కవిత్వం మీద సంపూర్ణమైన అవగాహన కలిగినవారని, సాహిత్యానికి ఆ రోజుల్లో అనేక రకాలుగా సహకరించా రని, సురవరం ఈ నేలకే జీవితాన్ని అంకితం చేశారని చెప్పారు. తంగేళ్ళ శ్రీదేవి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఆత్మ గౌరవాన్ని చాటి చెప్పిన గొప్ప కవి సురవరం ప్రతాపరెడ్డి అని, వారి స్మృతి నిత్య స్మరణీయమని పేర్కొన్నారు. తెలంగాణ సమాజం స్త్రీలు అంశం గురించి మాట్లాడింది నాయకి నాగమ్మ అని, ఆమె పోరాట పటిమను ఎదుర్కోలేకపోయారని అన్నారు. తెలంగాణ మహిళ పోరాట యోధురాలి పోరాటాలు నేటికి వీరోచి తంగా కనిపిస్తున్నాయని, రాణి రుద్రమ దేవుడిగా ఆనాడు రుద్రమ దేవిని పిలిచేవారని, ఆనాడు కూడా మహిళ వివక్ష ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సాహితీవేత్తలు, మహిళా రచయితలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులతో మెరుగైన సౌకర్యాలు

కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్

మల్కాజిగిరి, మే 28 (నినాదం)
మౌలాలి సర్కిల్ షఫీ నగర్, యాదవ్ డెయిరీ ఏరియా షఫీ నగర్ హిల్స్ ప్రాంతాలలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు సహకారం తో రూ.28 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు అభివృద్ధి పనుల ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజల సమస్యలను గుర్తించి, అదే ప్రాంతంలో త్రీఫేస్ విద్యుత్ సౌకర్యం కల్పించడం, జిగ్‌జాగ్‌గా ఉన్న విద్యుత్ వైర్లను సక్రమంగా ఏర్పాటు చేయడం, అవసరమైన చోట్ల ఎక్స్‌టెన్షన్ లైన్లు, కేబుల్ లైన్ల ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ మౌలాలి డివిజన్ అధ్యక్షులు పోతుల వినోద్ యాదవ్ దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం వినోద్ యాదవ్ మాట్లాడుతూ తనకు తెలిపిన సమస్యలను మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి దృష్టి కి తీసుకువెళ్లి సంబందిత అధికారులతో మాట్లాడించి ఆమోదమైన పనులను , త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభమ య్యేలా చర్యలు తీసుకుంటా మని, ప్రాంత అభివృద్ధి, ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నామని తెలిపారు. ఈ పనులు ప్రారంభం అవుతున్నందుకు స్థానిక ప్రజలు హృదయ పూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వకీల్ సలీం, కాంగ్రెస్ సీనియర్ నాయకులు హమీద్ భాయ్, యూసుఫ్ భాయ్, ఫరూఖ్ భాయ్, నర్సింగ్ రావు, ఆటో ఉస్మాన్ భాయ్, భీమ్‌రాజ్, సిద్దిక్, ఆజం భాయ్, జావిద్ భాయ్, పాండురంగ చారి, ప్రేమ్, మహిళా నాయకురాలు మహమూదా, కాలనీవాసులు పిల్లి ఆంజనేయులు యాదవ్, సాదిక్, నిసార్, గఫూర్, అస్లాం, తదితరులు పాల్గొన్నారు.

పరస్పర గౌరవం, ఐక్యతతో సమాజ అభివృద్ధి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

మల్కాజిగిరి, మే 28 (నినాదం)

అన్ని మతాల ప్రజలు పరస్పర గౌరవం, ఐక్యతతో కలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని సఫిల్ గూడ లోని గౌస్ ఇమ్రాన్ నివాసానికి వెళ్లి ఆయన కుటుంబసభ్యులకు, ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ బక్రీద్ పండుగ ప్రేమ, త్యాగం, సౌభ్రాతృత్వానికి ప్రతీక అని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు జేపీసీ వెంకన్న, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, గౌస్, ఇమ్రాన్, వంశీ ముదిరాజ్, సురేష్, అరుణ్ రావు, వంశీ, కృష్ణ, ఉపేందర్, సతీష్, నర్సింగ్ రావు, మణిరత్నం, సాయి సాగర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో భారీ చేరికలు

అల్వాల్, మే 28 (నినాదం)

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో తుర్కపల్లి డివిజన్‌కు చెందిన పలువురు స్థానిక నాయకులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వారికి బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన నాయకులు బాబురావు, మరియదాస్, అశోక్ కుమార్, రవికుమార్, మహేందర్, రాజీవ్, అశోక్, నాగరాజు, శేఖర్, విజయ్ కుమార్, రాజేష్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పుట్నాల కృష్ణా, శోభన్ బాబు, భాస్కర్ రెడ్డి, మహేష్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల ఆశీస్సుల తో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతోందని, నియోజకవర్గ అభివృద్ధి కోసం పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం, ప్రాధాన్యత ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు.

తారక రాముని కీర్తి ఆచంద్రతారార్కం

ఎన్టీఆర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న వక్తలు

వైరా మే 28 (నినాదం):

సమాజమే దేవాలయం – ప్రజలే దేవుళ్ళు అంటూ అట్టడుగున పడి నలిగి ఉన్న బడుగు బలహీన వర్గాల లో రాజకీయ చైతన్యాన్ని రగిలించి, సామాజిక విప్లవానికి నాంది పలికిన దివంగత మహానేత నందమూరి తారక రామారావు కీర్తి ఆచంద్రతారార్కం, అజరామరం అని పలువురు వక్తలు కొనియాడారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఎన్టీఆర్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. పలు సెంటర్లలో ఉన్న ఎన్టీఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన సభలలో స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు. సభలలో పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగు భాషను, తీయదనాన్ని విశ్వవ్యాపితం చేసి, తెలుగు సినిమాకి శాశ్వత కీర్తిని తెచ్చిపెట్టిన మహానటుడు ఎన్టీఆర్ అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, నిమ్స్ వైద్య కళాశాలలను స్థాపించిన విద్యాదాతగా అభివర్ణించారు. మండలాల వ్యవస్థను రూపొందించి ప్రజల పాదాల చెంతకే సుపరిపాలన తీసుకువచ్చిన దార్శనికుడు ఎన్టీఆర్ అని అన్నారు.

రెక్కాడితే గాని డొక్కాడని నిరుపేదలకు పట్టెడన్నం పెట్టాలని సదుద్దేశంతో రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టిన బ్రహ్మస్వరూపుడు ఎన్టీఆర్ అన్నారు. పేదలకు పక్కా ఇండ్ల నిర్మాణం, వృద్ధులకు పింఛన్ పథకాలను ప్రవేశపెట్టింది ఎన్టీఆర్ అన్నారు. వ్యవసాయ సహకార పరపతి సంఘాలు, సింగిల్ విండో బ్యాంకుల ఏర్పాటు ఎన్టీఆర్ హయాంలోనే జరిగిందన్నారు. కుమారులు, కుమార్తెలు, మనుమలు, మనవరాళ్లు ఎంతమంది ఉన్నా, ఏ ఒక్కరి వల్ల కూడా ఒక్క అవినీతి మరక అంటకుండా పరిపాలన చేసిన ఆయన రాజకీయ చరిత్ర నేటితరం నాయకులకు ఆదర్శప్రాయం అన్నారు. మహాజననేత ఎన్టీఆర్ పరమపదించి 30 సంవత్సరాలు గడిచినప్పటికీ, నేటికీ తెలుగు నాట ఇంటింటా ఇలవేల్పుగా పూజింపబడుతున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమాలలో కాంగ్రెస్ పార్టీ డాక్టర్ సెల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కాపా మురళీకృష్ణ, వైరా మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, మాజీ మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, పీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, శీలం వెంకట నర్సిరెడ్డి, దార్ణశేఖర్, తెలుగుదేశం పార్టీ వైరా నియోజకవర్గ బాధ్యులు చెరుకూరి చలపతిరావు, మండల అధ్యక్షులు కిలారు సురేందర్, చావా కాంతారావు, మందడపు మధుసూదన్ రావు, హరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు

పెబ్బేరు మే 28 (నినాదం):

త్యాగానికి, కరుణకు ప్రతీకగా నిలిచే బక్రీద్ (ఈద్-ఉల్-అజ్హా) పర్వదినాన్ని పురస్కరించుకుని పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. గురువారం స్థానిక ఈద్గా వద్ద ముస్లింలను కలిసి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మున్సిపల్ చైర్మన్ అక్కి శ్రీనివాస్ గౌడ్, బక్రీద్ పండుగ ప్రతి ఇంటా ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందించే సందేశాన్ని బక్రీద్ పండుగ అందిస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని కాపాడుతూ సఖ్యతతో జీవించాలని పిలుపునిచ్చారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నూతన మండల అధ్యక్షుడు రాందాస్, పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి మాట్లాడుతూ త్యాగం, సేవాభావానికి ప్రతీకైన బక్రీద్ పండుగ సమాజానికి ఆదర్శమని తెలిపారు. ఇరుగుపొరుగు వారితో ప్రేమాభిమానాలు పంచుకుంటూ పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ విజయ వర్ధన్ రెడ్డి, వెంకటేష్ సాగర్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, భాను ప్రకాష్ రెడ్డి, రంగా నరసింహ, వెంకట్ రాములు, యువ నాయకుడు ప్రఫుల్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత...

6వ వార్డు కౌన్సిలర్ బాకం సాయి కిరణ్...

సుల్తానాబాద్, మే 28(నినాదం):
సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రంలోని 6వ వార్డు పరిధిలో ఇటీవల మృతి చెందిన న్యాతరి మొం డయ్య , మలారపు లింగయ్య కుటుంబాలను 6వ వార్డు కౌన్సి లర్ బాకం సాయి కిరణ్ కార్యకర్తల తో కలిసి పరామర్శిం చారు . ఈ సందర్భంగా ఇరు కుటుంబాలకు 50 కిలోల బియ్యం అందజేసి, కు టుంబాలకుమనోధైర్యం కల్పించారు. కౌన్సిలర్ తోపాటు న్యాతరి దేవేందర్ కుమార్, అరెపల్లి హే మన్ రాజ్, మామిడిపల్లి శ్రీకాంత్, కొండ్ర వినయ్, అరెపల్లి ప్రతాప్, అరెపల్లి చోటు, అరెపల్లి పవన్, మణి, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.